# కథ 2002



కథాసాహితి

13

14 ఉత్తమ కథల సంకలనం

# కథ
# 2002

*

*సంపాదకులు*

**వాసిరెడ్డి నవీన్**
**పాపినేని శివశంకర్**

# KATHA - 2002

*Collection of best Short Stories of the year 2002*

***Released***
*on 7th September 2003 at Ongole by* ***Allam Rajaiah***

***Publication No - 13***

***Writers***
Vadrevu China Veerabhadrudu, Inayatullah, Mohammed Khadeer Babu, Bejjarapu Ravinder, Katragadda Dayanand, Kamala Kumari, Sunkoji Devendrachari, V. Pratima, Dr. M. Harikishan, Peddinti Ashok Kumar, Srikanth, Chandralata, Dr. V. Chandrasekhar Rao, Afsar

***Editors***
**Vasireddy Naveen**
**Papineni Sivasankar**

***Cover***
Paintings : Kapu Rajaiah
Design : Akshara Creators

***Publication***
***Katha Sahiti***
164, Ravi Colony, Trimulgherry
Secunderabad - 500 015.
Ph : 040-779 7691

***Copies available at***
**Visalandhra Book House,** Bank Street, Hyderabad and its Branches in A.P., **Prajashakthi Book House,** Chikkadpally, Hyderabad and its Branches in A.P., **Navodaya Book House,** Kachiguda, Hyderabad, **Navayuga Book House,** Sultan Bazar, Hyderabad, **Navodaya Publishers,** Eluru Road, Vijayawada, **Mythry Book House,** Eluru Road, Vijayawada, **Disa Pusthaka Kendram,** Chikkadpally, Hyderabad, **Mani Book Stall,** Sunday Market, Nellore,

Composed at **Akshara Creators,** Hyderguda, Hyd-29 Ph : 23244088 and Printed at **Charita Graphics,** Sai Nagar Colony, Alwal, Sec'bad. Ph : 56371347.

**Rs. 45**

**$ 5**

# కథాన్వేషణలో...

## పాపినేని శివశంకర్

సమాజ బాహ్యాంతరాల్లో ఇవాళ రెండు పరిణామాలు వేగంగా జరుగుతున్నాయి. ఒకటి ప్రపంచీకరణ అయితే రెండోది పతనీకరణ.

నువ్వీ ప్రపంచంలో ఎక్కడో పడి ఉన్న చిన్న వస్తువువి. నా (సంపన్నదేశ) ప్రయోజనానికి పనికి రావటమే నీ సామర్థ్యానికి ఆమోదపత్రం. నీ జాతి, నీ సంస్కృతి, నీ జీవనశైలి - అన్నీ వదిలేసి ఒక నిరావేశ, నిరాకార 'విశ్వనరుడు'గా (తేలిక మాటల్లో చెబితే మంచి నునుపైన గుండ్రాయిగా) నువ్వు రూపొందాలి. నేను విధించే ఆర్థిక, రాజకీయ, సామాజిక చట్రంలో నిశ్శబ్దంగా ఇమిడిపోవాలి. ఇది ప్రపంచీకరణ సారాంశం.

నువ్వు భద్రజీవన వాంఛాదశ దాటి సుఖలాలస దశలోకి ప్రవేశించు. అందుకు డబ్బు కావాలి. అప్పు చెయ్యి, అవినీతి పనులు చెయ్యి, అధికారం చెయ్యి. ఏ పనిచేసినా అన్నిటికీ డబ్బు చెయ్యి. తొందరగా చెయ్యి. నలుగురు అసూయపడేట్టు దర్పంగా జీవించు. సాత్వికంగా గాక కోరలు, పంజాలతో సంచరించు. హంగులు, పొంగులు, సుఖాలు ముఖ్యం. విలువలు, మానవ సంబంధాలు - ఇవన్నీ పాత రాతియుగం నాటి మాటలు. ఇది పతనీకరణ సారాంశం.

ఇంచుమించుగా ఒక దశాబ్దం నుంచి వేగాతివేగంగా జరుగుతున్న ఈ మార్పుల్ని గుర్తించటంలో తెలుగు కథ కొంతమేరకు సఫలమైంది. ఆ పాక్షిక సాఫల్యానికి ప్రతిబింబం ఈ సంకలనం.

ఈ కథల్లో 'రాజ్యపురుషుడి తొడల మధ్య వేలాడే ఒక మేఢ్రం' లాటి అస్వతంత్ర అధికారుల ఆత్మలు రాజ్యవ్యవస్థపై సంధించిన ప్రశ్నలున్నాయి. నమ్మిన ఆదర్శం కోసం సర్వ నాశనానికి సైతం వెరవని పెండెం కొట్ల స్వేచ్ఛా చరిత్రలున్నాయి. 'తీగెలు తెగిన వీణ' లాంటి ప్రాంతీయ సంవేదనలున్నాయి. కార్పొరేట్ వ్యవసాయాలు, కార్పొరేట్ చదువుల విషఫలాల వర్ణనలున్నాయి. పల్లెల వృత్తుల విధ్వంసంలో ఎగిరిపోతున్న ఆచార్ల అన్నంగుడ్డ లున్నాయి. ఒంటరి స్త్రీ పోరాటాలున్నాయి. అద్భుత నిశ్శబ్ద సృజన సంగీతాలున్నాయి. ప్రపంచీకరణ పెద్దపులుల పాలబడుతున్న ఆవుల అంబారావాలున్నాయి. ఇవి భిన్నభిన్న కోణాల నుంచి భిన్నభిన్న సామాజిక పరిణామాల్ని వైవిధ్యభరితంగా వ్యాఖ్యానిస్తున్నాయి.

వస్తు సంలీనత గల శిల్పం ఈ కథల్లో కనబడుతుంది. ***ప్రశ్నభూమి, పెండెం సోడా సెంటర్, నిశ్శబ్దపు పాట*** ల్లో నిరలంకార కథనాత్మక శైలి వుంది. Subdued Art ఉంది. ***నిత్య***

***గాయాల నది*** లో చక్కని రూపకీకరణ (Metaphor) ఉంటే, ***చూపు*** లో జానపద కల్పనా పద్ధతి ఉంది. ***ఒక చల్లని మేఘం*** లో ధ్వనిప్రాయమైన మేలైన ముగింపు ఉంది. ***ఆవు-పులి...*** కథలో మితిమీరకుండా జాగ్రత్తపడిన మాంత్రిక వాస్తవికత (Magical Realism) ఉంది. ఎక్కడా ఏ శిల్ప లేదా ఏ సాంకేతికత వస్తువును మింగెయ్యలేదు. కొన్ని కొన్ని చిన్న నెరుసులుండొచ్చు. ఉదాహరణకి ***ప్రశ్నభూమి*** కథలో అనవసరమైన, చిట్టచివరి వాక్యం లేకుంటే బాగుండుననిపిస్తుంది. ***రాచపుండు*** ను ఇంకొంచెం కట్టుదిట్టం చెయ్యొచ్చునన్పిస్తుంది. ***ఒక చల్లని మేఘం*** ఇంకాస్త విస్తరిస్తే బాగుండునన్పిస్తుంది. ***ఆవు-పులి...*** కథలో Romantic Flavour కొంచెం తగ్గితే బాగుండునన్పిస్తుంది.

కథా రచనలో ఒక కొత్త తరం బలపడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. (ఈ సంకలనంలో కనీసం పదిమంది నిన్నమొన్న కథలు రాయటం మొదలుపెట్టిన వాళ్ళే.) ఈ తరం రచయితలు ప్రపంచీకరణ మొదలు ప్రతి సామాజిక చలనానికి - కవిత్వానికి తీసిపోకుండా తక్షణం స్పందిస్తున్నారు. విషయ విశ్లేషణ సామర్థ్యం ఉంది వీళ్ళకి. తమ విశ్లేషణ సారాంశాన్ని ప్రత్యేక శిల్పంతో ఆవిష్కరించగల నేర్పు కూడా ఉంది. అయితే తాము చూడాల్సిన, చూపించాల్సిన దారి గురించి కొంతమందికి స్పష్టత లేదేమో. ఇందుకు సిద్ధాంత పరిజ్ఞానలోపం ఒక కారణం కావచ్చు. ఎన్నడూ లేనంత సందేహాలు, సందిగ్ధాలు, సంక్లిష్టతల మధ్య ఆధునిక జీవితం చిక్కుకుపోవటంతో, ఆ కనుచీకట్లో దోవ సరిగ్గా కనపడకపోవటం కూడా ఇంకో కారణం కావచ్చు.

సాహిత్య వస్తువుకి సామాజిక పార్శ్వం ఉంటుంది. వ్యక్తి పార్శ్వం ఉంటుంది (ఇవి రెండూ పరస్పర వ్యతిరేకాలు కావు). మొదటి పార్శ్వం నుంచి బాహ్యలోక సంఘర్షణ చిత్రించ బడితే రెండో పార్శ్వం నుంచి అంతర్లోక సంఘర్షణ చిత్రించబడుతుంది. రెండూ ముఖ్యమే. నిజానికి మొదటి పార్శ్వం నుంచి సామాజిక సమస్యల్ని, పోరాటాల్ని, ప్రభావాల్ని చిత్రించటం ఒక రకంగా తేలిక. అంతర్లోక చలన సంచలనాలు చిత్రించటం ఒక రకంగా కష్టం. మొదటి పనిని మొదటి నుంచి ఇప్పటిదాకా రచయితలు విజయవంతంగా చేశారు, చేస్తున్నారు. వ్యక్తి అంతరంగాన్ని పట్టించుకోవటమంటే వ్యక్తివాదమనే అపోహలో చాలా మంది ప్రగతిశీల రచయితలు, విమర్శకులు ఉన్నారు. వ్యవస్థ నుంచి వ్యక్తిలోకి, వ్యక్తి నుంచి వ్యవస్థలోకి - అనే ద్విముఖ క్రమాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే వ్యక్తివాద విశృంఖలతకు తావుండదు. ఆ విధంగా సందిగ్ధాల సమస్య, నిరంతర అనిశ్చితి, అంతర వైరుధ్యాల పోరాటం, వ్యక్తిత్వ విధ్వంసం, అస్తిత్వ వేదన లాంటి అంశాల్ని గూర్చి ఎంతైనా రాయాల్సి ఉంది. రాయగలిగిన వాళ్ళకి ఇవాళ వ్యవస్థలో వ్యక్తిత్వ విచ్ఛిన్నత (Disintigration of Personality) గొప్ప వస్తువు అవుతుంది.

ముఖ్యంగా ఈ తరం రచయితలు భాషా సౌష్ఠవం పట్ల, వాక్యనిర్మాణం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. తెలుగు సాహిత్యంలో తెలుగుదనం కోసం వెతుక్కోవాల్సిన అవస్థ ప్రాచీనకాలం నుంచీ ఉన్నదే. ఇప్పటి కొంతమంది రచయితలు భాషా ప్రాధాన్యాన్ని

ఉపేక్షిస్తున్నట్టు తోస్తుంది. ఇంగ్లీషు మాటలు అనవసరంగా ప్రవేశిస్తు న్నాయి. అనివార్య మైతే తప్ప ఇతర భాషాపదాలు వాడకపోవటం మంచిది. తెలుగు భాష ప్రత్యేక వ్యక్తీకరణ విధానాన్ని ప్రయత్న (అధ్యయన) పూర్వకంగా కాపాడుకోవాల్సిందే. ఎందుకంటే కథాశిల్పంలో భాష కూడా ఒక సొగసైన భాగం. మాండలిక భాషలోని సొగసును రచయితలు పదిలంగా పట్టుకుంటున్నట్టు ***నిచ్చెన, గుండ్లకమ్మ తీరాన, అన్నంగుడ్డ, పీడ*** కథల్లో కొంత తెలుస్తుంది.

రచయితలు ఇప్పటి యువతరాన్ని మనసులో పెట్టుకోవాలి. చదువులు జ్ఞానం కోసం కాదు, విలాసవంతమైన ఉద్యోగం కోసమని కార్పొరేట్ కళాశాలలు చెపుతున్నాయి. మనుషుల మధ్య శత్రుతత్వం, పోటీ సహజమని, అందర్నీ దాటి ఒడుపుగా దూసుకుపోవటమే వ్యక్తిత్వ వికాసమని మేధావులు చెపుతున్నారు. 'ప్రేమ'ను (so called) తిని, ప్రేమను జీర్ణించుకొని, ప్రేమనే విసర్జించమని సినిమా సంస్కృతి చెపుతున్నది. ఈ అస్తవ్యస్త పరిస్థితిలో యువకులకు అసలైన ఆత్మ వికాసం సంగతి ఎంతైనా తెలపాల్సి ఉంది.

హాస్యవ్యంగ్యాన్ని కథల్లో శక్తిమంతంగా పలికించగల రచయితలు తగ్గిపోతున్నారు. చుట్టూతా గంటు పెట్టుకున్న ముఖాల సమూహం తప్ప ఉల్లాసం, సల్లాపం తెలీని దైనందిన జీవనంలో ఉన్నాం. సాహిత్యంలోను అదే పరిస్థితి. అయితే సీరియస్ సాహిత్యం అంటే హాస్యవ్యంగ్యాలకు దూరమైంది కాదని గ్రహించాలి. నిజానికి సున్నితమైన హాస్యంతో లేదా వ్యంగ్యంతో రచన చెయ్యటం చాలా కష్టమైన పని.

ఆధునికానంతర వాద ధోరణిలో కొద్దిమంది రచయితలు తమకి, పాఠకులకి సమానంగా అర్థంగాని పద్ధతిలో రాస్తున్నారు. ఆధునికానంతర వాదాన్ని తిరగేస్తే సిద్ధాంతరాహిత్యవాదం అవుతుంది. ముక్కల్ని ఏకైకంగా చూడటం, విలువల్ని తిరస్కరించి ఇంద్రియానుభూతుల్ని ఆకర్షణీయంగా వర్ణించటం, యధాస్థితిని ఆమోదించి నిష్క్రియాపరత్వాన్ని జీవన విధానంగా ప్రతిపాదించటం, భాష మొదలు అన్ని వ్యవస్థల్ని విచ్ఛిన్నం చెయ్యటం వీళ్ళ పద్ధతి. ముక్కల్ని గుర్తించటం అవసరమే అయితే ముక్కలు ఎందుకవుతున్నాయో గుర్తించటం ఇంకా అవసరం. ఖండాల్ని అఖండంలో భాగంగా తెలుసుకున్నప్పుడే సమగ్ర జ్ఞానం ఏర్పడుతుంది. అర్థవంతం (meaningful) కాని ప్రయోగాలు అనర్థం చేస్తూ అర్థాంతరంగా అంతరిస్తాయి.

మొదటి నుంచి కథావిమర్శ పాలు తక్కువే. ప్రశంస లేదా దూషణ ఈనాటి సాహిత్య విమర్శకి పర్యాయపదంగా మారే పరిస్థితి వచ్చింది. ఏదో ఒక సైద్ధాంతిక ప్రాతిపదికపై విమర్శ జరగాలి. ముఖ్యంగా ఒక కథ మేలైన కథ ఎట్లా అవుతుంది? ఉత్తమ కథ - మంచి కథ - సాధారణ కథ - అథమ కథ అనే వాటిని ఏరకంగా వేరు చేసుకోవాలి? వెనుకబడ్డ ప్రాంతాల, సమూహాల కథలకు ప్రత్యేక ప్రమాణాలు ఉంటాయా? ఇటువంటి సందేహాలు తీర్చే విధంగా కథావిమర్శ వెలువడాలి.

*30 ఆగష్టు, 2003 - గుంటూరు*

# మామాట

*ఇది మా 13వ సంకలనం.*

*ఇప్పటికి 102 మంది రచయితలవి 175 కథలు ప్రచురించాం. ప్రతి సంవత్సరం కనీసం నలుగురైదుగురైనా కొత్త రచయితలను పరిచయం చేస్తున్నాం. ఇవాళ దాదాపు ఒక కొత్త కథకుల తరం మనముందున్నది. వీరంతా తమతమ పరిధుల్లో తమకు అర్థమైన మేరకు సమాజాన్ని, దాని చలనశీలతను చిత్రిస్తున్నారు. అందరూ సమాజాన్ని, కథా రచనను సీరియస్‌గా తీసుకున్న వాళ్ళే. ఈ కొత్తతరం కథారచయితలను ఎప్పటికప్పుడు పాఠకులకు పరిచయం చేయగలుగు తున్నామన్న తృప్తి ఉంది. ఈ కథలను అంచనా వేసే బాధ్యత విమర్శకులది.*

*కథలతో పాటు గత రెండు సంకలనాల నుండి ప్రచురిస్తున్న విస్తృత వ్యాసాన్ని ఈ 13వ సంకలనంలో కూడా అందిస్తున్నాం. తెలంగాణ కథాచరిత్రపై సమగ్రమైన వ్యాసాన్ని అందించిన కె. శ్రీనివాస్ గారికి కృతజ్ఞతలు. ఈ క్రమంలోనే ప్రాంతీయ కథాచరిత్ర వ్యాసాలను రాబోయే సంకలనాలలో అందించగలం.*

*రచయిత అనుమతి దొరకనందున **బొంద జూడనైతి** (రచన - జమీన్) కథను ప్రచురించ లేకపోతున్నాం.*

*ఈ సంకలనం ముఖచిత్రం కోసం తన అమూల్యమైన చిత్రాలను సహృదయంతో అందించిన ఆంధ్రులు గర్వించదగ్గ ప్రముఖ చిత్రకారులు **శ్రీ కాపు రాజయ్య** గారికి, అందుకు సహకరించిన **నందిని సిధారెడ్డి**కి, అందంగా ముద్రించిన **కళాజ్యోతి ప్రెస్ బాపన్న** గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.*

*తమ కథలను ప్రచురించడానికి అనుమతినిచ్చిన రచయితలకు, కథలకు ఆయా పత్రికల్లో బొమ్మలు వేసిన చిత్రకారులకు కృతజ్ఞతలు.*

*13 సంవత్సరాలుగా ఈ సంకలనాలు అందంగా తయారవ్వడం వెనుక ఇద్దరు ప్రధాన వ్యక్తు లున్నారు. ఒకరు **చరిత గ్రాఫిక్స్ పరుచూరి సుబ్బయ్య**. ఎక్కడా రాజీ పడకుండా బహుశా మాకంటే జాగ్రత్తగా వీటిని రూపొందించడంలో ఆయన పడే శ్రమకు ప్రతిఫలం ఏమివ్వగలం. రెండవవారు **అక్షర క్రియేటర్స్ సీత**. ముద్రణకు ముందు పుస్తకాన్ని అందంగా డిజైన్ చేయడానికి ప్రతి చిన్న విషయంలో ఆవిడ తీసుకునే శ్రద్ధను మాటల్లో చెప్పడం కష్టం.*

*వీరికి కృతజ్ఞతలు చెప్పుకోవడం మినహా మరేం చేయగలం.*

*మమ్మల్ని ముందుకు నడిపిస్తూ మా తప్పొప్పులకు తాను కూడా బాధ్యత వహిస్తూ, అనుక్షణం వెన్నంటి ఉండి ప్రోత్సహించే **శివారెడ్డి** గారు, ఇంకా పెద్దలు **కాళీపట్నం రామారావు, వల్లంపాటి వెంకటసుబ్బయ్య, చేకూరి రామారావు, అల్లం రాజయ్య, భమిడిపాటి జగన్నాథరావు** -*

*వీరందరికీ వినమ్రంగా నమస్కరిస్తూ...*

మీ
**కథాసాహితి**

# కృతజ్ఞతలు

ఈ సంకలనాలు ఇలా క్రమం తప్పకుండా, ఎంతో తక్కువ ధరతో వెలువడటానికి శాశ్వత ప్రాతిపదికన కొంత ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం ***(TANA)***కి,

అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి నవనీతకృష్ణ గారికి,

మొన్నటి దాకా కోశాధికారిగా ఉండి అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ బండ్ల హనుమయ్య గారికి,

ఈ విషయంలో ఎంతో చొరవ తీసుకొని ఈ సంకలనాలను తమవిగా భావించి, అభిమానించే ఆత్మీయ మిత్రులు తానా ప్రచురణల కమిటీ ఛైర్ పర్సన్ శ్రీ జంపాల చౌదరి గారికి,

హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం.

కథాసాహితి సంకలనాలను ఎంతో ఆసక్తిగా చదువుతూ, వాటి పట్ల ఆదరాభిమానాలు చూపించి, సహకరిస్తున్న అమెరికాలోని సాహితీ మిత్రులందరికీ కృతజ్ఞతలు.

# కథా క్రమం


| | | | |
|---|---|---|---|
| 1. | ప్రశ్నభూమి | ... వాడ్రేవు చినవీరభద్రుడు | 1 |
| 2. | నిచ్చెన | ... ఇనాయతుల్లా | 25 |
| 3. | పెండెం సోడా సెంటర్ | ... మహమ్మద్ ఖదీర్‌బాబు | 41 |
| 4. | నిత్య గాయాల నది | ... బెజ్జారపు రవీందర్ | 59 |
| 5. | గుండ్లకమ్మ తీరాన | ... కాట్రగడ్డ దయానంద్ | 69 |
| 6. | చూపు | ... కమలకుమారి | 81 |
| 7. | అన్నంగుడ్డ | ... సుంకోజి దేవేంద్రాచారి | 99 |
| 8. | రాచపుండు | ... వి. ప్రతిమ | 111 |
| 9. | ఒక చల్లని మేఘం | ... డా॥ యం. హరికిషన్ | 125 |
| 10. | పీడ | ... పెద్దింటి అశోక్‌కుమార్ | 131 |
| 11. | నిశ్శబ్దపు పాట | ... శ్రీకాంత్ | 143 |
| 12. | ఆవర్జా | ... చంద్రలత | 155 |
| 13. | ఆవు-పులి మరికొన్ని కథలు | ... డా॥ వి. చంద్రశేఖర రావు | 173 |
| 14. | గోరీమా | ... అఫ్సర్ | 183 |
| తెలంగాణ కథా చరిత్ర - కొన్ని సమస్యలు | | ... కె. శ్రీనివాస్ | 199 |
| కథలు - కథకులు - 13 సంకలనాల కథల సూచి | | | 210 |
| సంకలనాలు - ఆవిష్కరణలు | | | 214 |

# ప్రశ్నభూమి

## వాడ్రేవు చినవీరభద్రుడు

సబార్డినేట్ జడ్జి కోర్టు హాలు ఎన్నడూ లేనంతగా కిటకిటలాడుతోంది. మి-మండల రెవెన్యూ అధికారి కె. మోహనచంద్ర పైన మండలాధ్యక్షుడు గరుగుబిల్లి రామినాయుడు పెట్టిన కేసు విచారణ చివరిదశకు చేరుకుంది. జిల్లా అంతటా సంచలనం రేకెత్తించిన కేసు గత ఆర్నెల్లుగా కోర్టులో నలుగుతూ అన్ని దశలూ దాటి ముగింపుకు వచ్చింది. ప్రభుత్వాధికారులూ, రాజకీయ వర్గాలూ, పాత్రికేయులూ అందర్నీ ఆకర్షించిన కేసు కావడంతో కోర్టు తెరిచేవేళకే ఎక్కడెక్కడివారూ వచ్చి చేరారు. హాలు మొత్తం నిండిపోగా కొంతమంది గది బయట తలుపు దగ్గరా, కిటికీల దగ్గరా జమకూడారు. అక్కడ చోటు దొరకనివారు కోర్టు ఆవరణలోని వేపచెట్ల కిందా, నిద్రగన్నేరు చెట్లకిందా గుంపులు గుంపులుగా చేరి మాటల్లో పడ్డారు.

జనవరి నెల చివరికి వస్తున్నా, పొద్దు బాగా ఎక్కినా ఇంకా గాలిలో చలి పోలేదు. శిశిర రుతువు రాబోతున్న జాడగా పసుపు రంగుకు తిరిగిన ఆకులు చెట్ల కొమ్మల మీద నిలవలేక గాలిలో తేలుకుంటూ పోతున్నాయి. కక్షిదారుల కోసం కోర్టు పక్షులకోసం, టీ కాఫీలు అమ్మే బండ్లు నెమ్మదిగా స్టవులు వెలిగించాయి. వేరుశనక్కాయలూ, బఠానీలు అమ్మేవారు కూడా నెమ్మదిగా చేరుకున్నారు. ఒకరిద్దరు లాయర్లు, పోలీసులు కోర్టు ఆఫీసు గదుల్లో మంతనాలు చేస్తున్నారు.

కోర్టు హాల్లో ఇంకా మాజిస్ట్రేటు ప్రవేశించలేదు.

మోహనచంద్ర ఎవరితో మాట్లాడకుండా వెనుక బెంచీపైన కూర్చుని ఉన్నాడు. అతని పక్కన మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుభాస్‌చంద్రబోస్, గ్రామ పాలనాధికారి రాగి ఎల్లయ్యా నిల్చుని ఉన్నారు. వాళ్ళు చిన్న గొంతుకలో తమలో తాము మాట్లాడుకుంటున్నారు. కానీ వారి స్వరంలోనూ వారి హావభావాల్లోనూ తమ ఎమ్మార్వో పట్ల ఒక సహానుభూతి, గౌరవం ద్యోతకమయ్యేలా ప్రవర్తిస్తున్నారు. రామినాయుడూ, అతని పార్టీ కార్యకర్తలూ, గ్రామ సర్పంచీ మరొక పక్క గోడకి ఆనుకొని నిలబడి ఉన్నారు. రామినాయుడు ఉండుండి గ్రామ సర్పంచి భుజంపైన చెయ్యివేసి అనితో ఏదో మాట్లాడుతూ మధ్యలో ఆలోచనాపూర్వకంగా తల పంకిస్తున్నాడు. బహుశా ఎమ్మార్వో, ఎంపీపీ ఇద్దరూ కూడా ఈ కేసు ఎందుకు మొదలయ్యిందా, ఎటువంటి మలుపులు తిరిగిందా అని నెమరు వేసుకుంటూ ఉండవచ్చు.

ఆరునెల్ల కిందట ఆగస్టు పధ్నాలుగు రాత్రి, తెల్లవారితే స్వాతంత్ర్య దినోత్సవం అనగా ఆ రాత్రి ఎనిమిది, ఎనిమిదన్నర మధ్య రామినాయుడు భార్య నడుపుతున్న చౌకధరల దుకాణాన్ని ఎమ్మార్వో తనిఖీ చేయడానికి పోయాడు. దుకాణంలో రేషనుకార్డులు పెద్దమొత్తంలో దొరికాయనీ, పేదలకు అందకుండా నిలవచేసిన బియ్యం బస్తాల్ని పట్టుకున్నాడనీ, దానివల్ల సంభవించే క్రిమినల్ కేసులకు భయపడి రామినాయుడు - తనిఖీ పేరున ఎమ్మార్వో తన ఇంటిలోకి చొరబడి తన భార్యతో అసభ్యంగా ప్రవర్తించబోయాడని కోర్టులో ఫిర్యాదు చేసాడని రెవెన్యూ అధికారుల వాదన.

అలాకాదు, ఎమ్మార్వో తనిఖీ చేయదల్చుకుంటే రాత్రివేళ మాత్రమే ఎందుకు రావాలనీ, వచ్చినవాడు దుకాణంలో ప్రవేశించకుండా తన ఇంట్లో ఎందుకు ప్రవేశించవలసి వచ్చిందనీ,

ప్రవేశించడంతో ఆగకుండా తన భార్యతో మాటలు పెంచవలసిన పనేమిటని రామినాయుడు వాదన. ఆ రాత్రి ఎనిమిది గంటల వేళ ఎమ్మార్వో తన బండి దిగి చౌకధరల దుకాణం తనిఖీ చేయబోతే అది మూసి ఉందనీ ఆ దుకాణం రామినాయుడు ఇంట్లో ముందువైపు పక్కగా ఉండే ఒక చిన్న గది అయినందువల్లా దాన్ని అతని భార్యనే నడుపుతున్నందువల్లా అతని భార్యని ఎమ్మార్వో పిలవవలసి వచ్చిందనీ దాన్ని రామినాయుడు మరొకలా చూపించే ప్రయత్నం చేస్తున్నాడనీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చెప్తున్నాడు.

కానీ ఆ రాత్రి వాళ్ళు వచ్చింది ఎనిమిది గంటలకు కాదనీ, ఎనిమిదిన్నరకనీ అప్పుడు వర్షం పడుతోందనీ, కరెంటు లేదనీ ఆ టైములో ఏ చౌకధరల దుకాణమైనా మూసే ఉంటుందనీ అటువంటి వేళ ఎమ్మార్వో తన ఇంటి తలుపు తట్టడంలో దురుద్దేశాన్ని అందరూ గమనించాలని రామినాయుడి విన్నపం. అతని వాదనని నిరూపించుకోవడానికి వందమందికి పైగా సాక్షుల్ని అతను ప్రవేశపెట్టాడు. చీకట్లో వర్షం పడుతుండగా, ఆ బురదలో, ఆ రాత్రి అందరు సాక్షులు అక్కడ ఎలా ఉండవచ్చునీ, అప్పుడేదో జరగబోవచ్చని వాళ్ళు ముందే ఎలా ఊహించారనీ, దాని వెనుక రాజకీయ దురుద్దేశ్యాన్ని కోర్టు గమనించాలనీ గ్రామ పాలనాధికారి విన్నవిస్తూ వచ్చాడు. చౌకధరల దుకాణానికి ఉన్న తలుపూ, ఇంటి తలుపూ ఒక్కలానే ఉంటాయని చీకట్లో ఒక తలుపు తట్టబోయి మరొక తలుపు తట్టి ఉండవచ్చునీ అలాగే ఎమ్మార్వో తనిఖీకి పోయినవేళ ఎనిమిది గంటలా ఎనిమిదిన్నరా అన్నది నిరూపించడం కష్టమనీ వర్షం పడుతుండే వేళలో టైముని ఖచ్చితంగా గమనించడం సాధ్యంకాదనీ అందువల్ల ఒకవేళ ఎదిరి సాక్షులు చెప్పేది నిజమే అనుకున్నా ఎమ్మార్వో చేసిన పనిని 'మిస్టేక్ ఆఫ్ ఫాక్ట్'గా గమనించాలని లాయరు వాదించాడు.

కేసులో కీలకమైన మనిషి రామినాయుడి భార్య ఇప్పటిదాకా కోర్టుకి హాజరు కానేలేదు. ఆమెకి మూర్ఛవ్యాధి ఉందనీ, కోర్టు హాల్లో ప్రవేశిస్తే జనాన్ని చూసి బెదిరి మూర్ఛపోతుందనీ, అందువల్ల ఆమెకి బదులుగా ఆ సంఘటన జరిగినప్పుడు తను కూడా ఉన్నందున తన సాక్ష్యం చాలుననీ రామినాయుడు జడ్జికి చెప్పుకున్నాడు. ఒకవేళ సాక్ష్యం చాలకపోతే అప్పుడు ఆమె దగ్గరకు ఒక కమీషనర్‌ను పంపి వాంగ్మూలం తీసుకోవచ్చని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహా ఇచ్చాడు. అంతవరకూ పోలీసు నమోదు చేసిన స్టేట్‌మెంట్ ఆధారంగా విచారణ కొనసాగిస్తే చాలని కూడా ప్రాసిక్యూటర్ జడ్జికి చెప్పుకొన్నాడు.

జరిగిన సంఘటన పైన పత్రికలు రెండురకాలుగానూ రాసాయి. ఎమ్మార్వోకి వ్యతిరేకంగా రాసినవారు రాజకీయ ఒత్తిడికి లోనయ్యి రాసారని రెవెన్యూ వర్గాలు అంటుంటే, అతనికి అనుకూలంగా రాసినవాళ్ళు ప్రభుత్వానికి అమ్ముడుపోయిన వాళ్ళని ఎదుటివాళ్ళు ఆరోపించారు. ప్రజాభిప్రాయంలో కూడా ఒక చీలిక స్పష్టంగా కనిపించింది. ఎమ్మార్వో కుర్రవాడు, ఏదో ఒక మేలు ప్రజలకి చెయ్యాలన్న తపన ఉన్నవాడు, అతను స్ట్రిక్ట్‌గా ఉన్నందున రాజకీయశక్తులు అతన్ని అప్రతిష్ట పాలు చేయడానికి పన్నిన కుట్ర అని ఒక వర్గం అంటే, నిజానిజాలు చెప్పడం కష్టమనీ ఎమ్మార్వో ఇంకా పెళ్ళికాని యువకుడనీ కేవలం సదుద్దేశంతోనే అతను ఆ రాత్రివేళ ఆ తనిఖీకి

వెళ్ళి ఉంటాడని నమ్మలేమనీ మరోవర్గం వాదించారు. తలలు పండిన కొందరు పెద్దలు నిజానిజాలు ఏమయినప్పటికీ ఎమ్మార్వో అనుభవం లేకుండా దుడుకుతనంతో చేసిన పని అనీ అందువల్లే ఇబ్బందిలో పడ్డాడనీ ఒక జీవితసత్యాన్ని కనుగొన్న సంతోషంతో వ్యాఖ్యానిస్తూ ఉన్నారు.

ఇంతలో అందరి శబ్దాల్నీ, నిశ్శబ్దాన్నీ తుడిచిపెడుతూ కోర్టుహాల్లోకి సబ్‌జడ్జి ప్రవేశించాడు. ఆయన ముందు కోర్టు బంట్రోతు ఎర్రబిళ్ళ డవాలు ధరించి ముందు అడుగులేస్తూ కోర్టు నుద్దేశించి జడ్జి వచ్చినట్టుగా కోర్టు ప్రొసీడింగ్సు మొదలు కాబోతున్నట్టుగా సూచన చేసే ఒకలాంటి అరుపు ఏదో అరిచి పక్కకి తప్పుకున్నాడు.

మాజిస్ట్రేట్ని చూస్తూనే కోర్టు హాల్లోని వారంతా లేచి నిలుచున్నారు. కొందరు దేవుడి విగ్రహానికి మొక్కినట్టుగా ఆయనకు మొక్కారు.

తిరిగి అందరూ కూర్చోబోతున్న మొదటి కొన్నిక్షణాల్లోనే కొందరు లాయర్లు ఆయన ఎదటికి పోయి వినయంగా తమ తలల్నీ, శరీరాల్నీ వంచి తమ కేసుల్లో సాక్షులు రాలేదనో, పార్టీలు రాలేదనో మరో కారణం చేతనో వాయిదాలు కోరుకున్నారు. వారి కోరికల్ని మాజిస్ట్రేట్ మంజూరు చేస్తున్న సమయంలో బెంచి క్లార్క్ వాటిని నమోదు చేసుకుంటున్నాడు. కోర్టు టైపిస్టు మాజిస్ట్రేట్ ఎదురుగా చిన్న టేబిలుపైన తన పాత రెమింగ్టన్ టైపురైటర్ని సరిచేసుకుంటున్నాడు. వాయిదాలు పొందిన లాయర్లు మరొకసారి మాజిస్ట్రేట్కి శిరసు వంచి నమస్కరించి సెలవు తీసుకుని బయటకు పోతుంటే ఎమ్మార్వో తరపున డిఫెన్సు వాదన వినిపిస్తున్న లాయరూ, పబ్లిక్ ప్రాసిక్యూటరూ ముందుకు వచ్చారు. వారిని చూసి బెంచి క్లార్కు వారి కేసుకు సంబంధించిన ఫైలుని తీసి మాజి స్ట్రేట్ అనుమతి కోసమన్నట్టుగా ఆయనవైపు చూస్తున్నాడు.

లాంఛనప్రాయమైన ప్రొసీడింగ్స్ ముందు కానిచ్చి తరువాత చాలా ముఖ్యమైన అంశం వైపు మొగ్గు చూపేవాడిలా మాజిస్ట్రేట్ వారిని చూస్తూ "ఆఁ ఆ... ఈ కేసులో సాక్ష్యాలన్నీ వినడమై పోయింది కదా!" అన్నాడు.

ఆయన నోటి వెంట సాక్ష్యం అన్న పదం వినగానే అంతదాకా ఒక పక్కగా నుంచున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ముందుకు అడుగువేసి మాజిస్ట్రేట్ కళ్ళలో పడేలా తను అటెన్షన్‌లోకి వస్తున్నట్టుగా భంగిమని మార్చాడు. మళ్ళీ మాజిస్ట్రేటే అందుకుని "ఈ కేసు పూర్తి అయిపోయేదే కానీ లాస్ట్‌టైం మీ క్లయింటు చెప్పుకునేదేమన్నా ఉందా అని అడిగినప్పుడు ఆయన తనొక స్టేట్ మెంట్ ఇవ్వాలనీ, అది కొంత లెంగ్తీగా ఉంటుందనీ టైము ఇవ్వాలనీ అన్నాడు కదా! ఈరోజు అది విందాం" అన్నాడు ఎమ్మార్వో తరపు లాయర్తో.

ఆ మాట వినబడగానే మోహనచంద్ర ముందుకి అడుగు వేసాడు. అతను ఆ మాట ఎక్కడ వినలేదో అన్నట్టుగా అతని లాయరు కూడా అతనివైపు తిరిగి ముందుకు రమ్మన్నట్టుగా సైగ చేసాడు.

ముందుకి వచ్చిన మోహనచంద్రని మాజిస్ట్రేట్ ఎదురుగా విట్నెస్‌బాక్స్ ఉండవలసినచోట ఉన్న కుర్చీ దగ్గరకు కోర్టు కానిస్టేబిలు దారి చూపాడు. మోహనచంద్ర చాలా ఉదాసీనంగా అటు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=116**